అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

మల్లాపూర్,మే 19: డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో రూ.68 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, వాసుగౌడ్, దయాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, మే 19: నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఈస్ట్ కళ్యాణపురి కాలనీలో సుమారు రూ.52 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఈ ఈ హరిలాల్‌తో కలిసి వారు సోమవారం పర్యవేక్షించారు.కార్యక్రమంలో డీఈ విన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు ఎ.కొండల్ రెడ్డి, జగన్, శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్,కాలనీ అధ్యక్షులు సతీష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో అబ్దుల్ సత్తార్‌కు నివాళి

ఉప్పల్, మే 19 : వివిధ పత్రికల్లో పనిచేసిన జర్నలిస్టు అబ్దుల్ సత్తార్ మృతి చెందిన సందర్భంగా ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో పలువురు జర్నలిస్టులు సోమవారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, మాదిరాజు సురేష్ కుమార్, శ్రీధర్ రావు, కిశోర్, శివాజీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

సరస్వతి పుష్కరాల్లో మల్లారెడ్డి

సిటీబ్యూరో, మే19,(నమస్తే తెలంగాణ): దక్షిణ కాశీగా పిలువబడే కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సోమవారం హాజరై త్రివేణి సంఘమంలో పుణ్యస్నానాలాచరించారు. అనంతరం కాళేశ్వరం శ్రీ ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి బయలుదేరి వరంగల్ జిల్లా కేంద్రంలోని భద్రకాళి ఆలయంలో అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయల పూజారులు ఎమ్మెల్యేను సనానించి జ్ఞాపికను అందజేశారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ

మేడ్చల్ కలెక్టరేట్, మే 19: ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 66 వినతులను వచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

పేదల నివాస ప్రాంతాల్లో నీటి బిల్లులను మాఫీ చేయాలి

జీఎంకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి.

పోచారం మే19: పోచారం మున్సిపాలిటీలో పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో ప్రతిరోజు రావల్సిన కృష్ణా నీరు రోజు విడిచి రోజు సరఫరా అవుతున్నాయని, బోరు నీటితో కలిపి ప్రతిరోజు నీటి సరఫరా అవుతుందని దీంతో పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో తాగునీటి బిల్లులను మాఫీ చేయాలని పోచారం మాజీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి నీటి సరఫరా జీఎం సునీల్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనరసింహకాలనీ,ఇందిరానగర్, అన్నానగర్,వీకర్‌సెక్షన్ కాలనీ తదితర ప్రాంతాల్లో పూర్తిగా పేద ప్రజలు నివసిస్తారని మాజీ చైర్మన్ జీఎంకు వివరించారు.

కార్యక్రమంలో నీటి సరఫరా ఏఈ ప్రభాకర్‌రెడ్డి, నాయకులుకె.ఎం రెడ్డి,రవీందర్,ఆనంద్,మహేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సిగ్నల్ ఏర్పాటు..మూసేసిన రోడ్డును ప్రారంభిస్తాం

అధికారులతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాయిజన్‌శేఖర్

ఉప్పల్, మే 19: రాఘవేంద్రనగర్ ఇందిరానగర్ వెళ్లే వారికి త్వరలోనే సిగ్నల్ ఏర్పాటు చేసి, మూసివేసిన రోడ్డును త్వరలోనే ప్రారంభించేలా చూస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు. ఇదే విషయమై డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కాప్రా సర్కిల్ ఈ ఈ నాగేందర్‌లతో కలిసి సమస్యపై సోమవారం చర్చించి పరిశీలించారు. రాఘవేంద్ర నగర్, ఇందిరానగర్ , శాంతి గార్డెన్స్, రవీంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ, సాయి నగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్ర నగర్‌లోకి వెళ్లే వారు వ్యాల్యూజోన్ వద్ద నుంచి రాంగ్‌రూట్‌లో తమ తమ ఇండ్లకు చేరుకుంటున్నారన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కరించడానికి త్వరలోనే రాఘవేంద్రనగర్‌కు వెళ్లే యూటర్న్ వద్ద కొత్త సిగ్నల్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సమస్యకు అలాగే ప్రమాదాల నివారణకు పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ జగన్, ఏఈ కీర్తి, వినీత్ వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్,స్థానిక నాయకులు సాయి జన్ శేకర్, బుచ్చన్న గౌడ్, రాంబాబు, భూపాల్ రెడ్డి, కర్ణ, రాజశేఖర్, యాదగిరి, నర్సింగ్ రావు, శ్రీను,పాల్గొన్నారు.

నాచారంలో జిమ్ పరిశీలన

నాచారం సీడీఎస్ భవనంలో ఏర్పాటు చేసిన జిమ్ వివిధ కారణాల వల్ల నిరుపయోగంగా ఉండడాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిమ్‌లోని వస్తువులు చోరీకి గురైనట్లు తెలిసిందన్నారు. ఇదే విషయమై కొంతమంది సమాచారం అందించగా జిమ్‌ను పరిశీలించామని చెప్పారు. కాలనీ సంఘాలు ముందుకు రాకపోతే ఈ జిమ్‌ను వేరే ప్రాంతానికి తరలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్ డీఈ బాలకృష్ణ ఏఈలు కీర్తి , వినీత్, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ నాయకులు సాయిజెన్ శేకర్, బుచ్చన్నగౌడ్, కర్ణ, రాజశేఖర్, భూపాల్ రెడ్డి, యాదగిరి , సీను, నర్సింగ్‌రావు , హరిప్రసాద్, ఈశ్వర్ శ్రీను, పాల్గొన్నారు.

తాడూరి గగన్‌కుమార్ నిరాహారదీక్ష భగ్నం

కాప్రా, మే 19: ఏఎస్‌రావునగర్ డివిజన్ జైజవాన్ కాలనీలో నిర్మించిన పది షట్టర్లను జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సమాచార హక్కు సాధన సమితి ప్రతినిధి తాడూరి గగన్‌కుమార్ సోమవారం కాప్రాసర్కిల్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఒక రోజు నిరాహారదీక్షను పోలీసులు భగ్నం చేశారు. కుషాయిగూడ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జైజవాన్‌కాలనీకి సంబంధించిన షట్టర్ల విషయమై కాప్రాసర్కిల్ డీసీ జగన్‌ను వివరణ కోరగా దీనిపై సంబంధిత అధికారులతో విచారణ జరుగుతున్నదని అన్నారు.

సేంద్రియ పద్ధతుల్లో పంటలను సాగు చేయాలి

శామీర్‌పేట్, మే 19: సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా.శ్రీదేవి అన్నారు. రైతు వద్దకు శాస్త్రవేత్తలు కార్యక్రమం మూడుచింతలపల్లి మండలం లక్ష్మా పూర్ గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాటించాల్సిన ప్రొఫిసర్ డా.శ్రీదేవి మాట్లాడుతూ యూరియా వాడకం, పంట మార్పిడి, చెట్లు పెంపకం, రశీదులు, రసాయనిక మందుల వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదనంగా పలు చీడపీడలు – యాజమాన్యం, విత్తన ఎంపిక, నేల యాజమాన్యం, భూసార పరీక్ష వంటి అంశాల గురించి చర్చించి పలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ రైతులు, ఆదర్శ రైతులు, విద్యార్థులు, మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌యూబీల నిర్మాణం

మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లి వద్ద ఆర్‌యూబీ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న రైల్వే అధికారులు.

మల్కాజిగిరి, మే 19: ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌యూబీలను నిర్మిస్తున్నామని రైల్వే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషన్ రెడ్డి అన్నారు. సోమవారం మచ్చ బొల్లారం డివిజన్ తుర్కపల్లి వద్ద రూ.4కోట్లతో చేపట్టనున్న ఆర్‌యూబీ నిర్మాణానికి రైల్వే అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలోరైల్వే సెక్షన్ ఆఫీసర్ రవి ప్రకాష్, ఇంజినీర్ నరసింహా రెడ్డి, జలమండలి అధికారి సుజయ్, రమేష్, నాయకులు రమేష్, అనిల్‌కిశోర్, శోభన్ బాబు, పరమేష్ ,దేవేందర్, జావిద్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం

ప్రభుత్వ స్థలంలో వెలిసిన నిర్మాణాలను కూల్చివేస్తున్నారు రెవెన్యూ సిబ్బంది

పీర్జాదిగూడ మే 19: ప్రభుత్వ భూమి ఆక్రమించి ఎటువంటి నిర్మాణాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని తహసీల్దార్ హసీనా హెచ్చరించారు. సోమవారం మేడిపల్లిలోని ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 103లో కొందరు స్థానికులు రాత్రికి రాత్రే గుడిసెలు వేయడంతో సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సోమవారం సంఘటనా స్థలానికి చేరుకొని సిబ్బంది జేసీబీతో నిర్మాణాలను పాటు గుడిసెలను తొలగించారు. గతంలో ఇచ్చిన పట్టాలకు ల్యాండ్ పొజిషన్ చూపించలేదని తమకు పట్టాలు ఇచ్చిన స్థలంలోనే ప్లాట్లు కేటాయించి న్యాయం చేయాలని, వేడుకుంటూ ఈ విషయంపై చర్యలు తీసుకోవాలన బాధితులు అధికారులను కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ మున్సిపల్ అధికారులు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించాలి

ఘట్ కేసర్ పోస్టు ఆఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న సురేష్

ఘట్‌కేసర్,మే 19: శిథిలావస్థకు చేరుకున్న గురుకుల్ విద్యాలయానికి పూర్వవైభవం కల్పించే వరకు గ్రామస్తులు ఉద్యమానికి సిద్ధం కావాలని జనచైతన్య సేవా సమితి సభ్యుడు శివరాత్రి సురేష్ కోరారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన వేలాది మందికి ఉజ్వల భవిష్యత్ అందించిన గురుకుల్ విద్యాలయం ప్రభుత్వ నిరాదరణకు గురై శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఆ విద్యాలయానికి పూర్వవైభవం కల్పించాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చేపట్టిన ఉత్తరాల ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలికి ముఖ్యమంత్రికి ఉత్తరాలు పంపాలని కోరారు. ఇంటింటి ప్రచారం అనంతరం ఉత్తరాలను పోస్టు చేశారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిరస్మరణీయులు

మౌలాలిలో సందరయ్య చిత్రపటానికి పూలమాల నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రామంతాపూర్: సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘట్‌కేసర్‌లోని సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మల్కాజిగిరి, మే 19: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిరస్మరణీయులని సీపీఎం నాయకులు అన్నారు. సోమవారం మౌలాలిలోని పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు పి మంగ, రాజలక్ష్మి, అనూష, అనిత, షాహిద్, నరసమ్మ, లక్ష్మి, రజిత, రమేష్‌పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం సీనియర్ జిల్లా నాయకుడు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్ సబిత అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, నాగమణి, సునీత, రేణుక, కవిత, నాగేష్, సంజన తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు దక్షణాది భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సీపీఎం వ్యవస్థాపక కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం ఉప్పల్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న, సీపీఎం నాయకులు వెంకటేష్ ,ప్రభాకర్, సుగుణమ్మ శశి నవీన్, సాయి, భాను,పాల్గొన్నారు.

రక్త మైసమ్మ ఆలయానికి విరాళం



మైసమ్మ దేవాలయానికి నగదు విరాళం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్.

రామంతాపూర్ ,మే 19 : రామంతాపూర్‌లోని రామ్‌శంకర్‌నగర్ రక్త మైసమ్మ ఆలయానికి సోమవారం యాదవ సంఘం నేత సర్వ శ్రీనివాస్ యాదవ్ తన కుమారుడు రేవంత్ యాదవ్ జ్ఞాపకార్థం సోమవారం ఒక లక్ష 116 లు ఆలయ ప్రధాన అర్చకులు గోవిందరాజులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ ఆలయాల అభివృద్ధికి రూ.26 లక్షలు విరాళంగా ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలోఆలయ ప్రతినిధులు సుర్వి మురళి గౌడ్, బీరప్ప, చిత్తూర్ అశోక్ చారి, రాము ,దినేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి

బాలానగర్, మే 19: ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం హిందూ శ్మశానవాటికలో రూ. 45లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

భార్యతో గొడవపడి భర్త అదృశ్యం

సాయి వెంకటకృష్ణ(ఫైల్)

ఘట్‌కేసర్, మే 19: భార్యతో గొడవపడి భర్త అదృశ్యమైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్ స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్‌కు చెందిన గాయారు సాయి వెంకట కృష్ణ (34), జ్యోతి దంపతులు నివా సం ఉంటున్నారు. 8 సంవత్సరాల క్రితం వివాహమైంది. కాగా ఇటీవల భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈనెల15న భార్యతో గొడవపడిన సాయి వెంకటకృష్ణ పనికి వెళుతున్నట్లు చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుంది.దీంతో అతని కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం ఘట్‌కేసర్ పోలీసులను భార్య జ్యోతి ఆశ్రయించి ఫిర్యాదు చేసిం ది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మానసిక ఒత్తిడి తాళ లేక ఆత్మహత్య

శేరిలింగంపల్లి, : మానసిక ఒత్తిడి తళలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాయదుర్గం పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్, కౌకుంట్ల మండలం, అప్పంపల్లికి చెందిన విజయ్ చైతన్య(31) రాయదుర్గంలోని పోచమ్మబస్తీలోని రెడ్డిసేనా మెన్స్ హాస్టల్లో ఉంటూ.. స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. హాస్టల్లో సీలింగ్ ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ నిర్వాహకుడు రంజిత్‌రెడ్డి పోలీసులకు సమాచారం అందించగా.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. తండ్రి వెంకట్రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చైతన్య పదేండ్ల క్రితం పెండ్లి చేసుకున్నట్లు, ఓ కూతురు జన్మించినట్లు పోలీసులు తెలిపారు. భార్యతో మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకుని ఏడాది నుంచి ఒంటరిగా ఉంటున్నాడు. అప్పటి నుంచి మానసిక ఒత్తిడికి గురైన చైతన్య ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు.

కీసరలో నేడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

కీసర,మే19: కీసర పంచాయతీ కార్యాలయంలో ఈనెల 20 వ తేదీన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయాధికారి మాధవిలత తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు విచ్చేస్తున్నారని, ఈ సమావేశంలో రైతులు అధిక సంఖ్యలో విచ్చేచాలని కోరారు.

రామంతాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి

విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

బైపాస్‌రోడ్డులో విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

రామంతాపూర్ మే 19 : ఉప్పల్ నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి విగ్రహాన్ని రామంతాపూర్‌లో ఏర్పాటు చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి కుమార్, ఉప్పల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్ , డివిజన్ ఇన్‌చార్జి తవిడ బోయిన గిరిబాబు, మాజీ యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర వినోద్ ముదిరాజ్ తెలిపారు. సోమవారం బైపాస్ రోడ్డులో విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబర్‌పేట్ అలీ కేఫ్ నుంచి ఉప్పల్ మెట్రో వరకు ఉన్న బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం రాజిరెడ్డి ఎంతో అభివృద్ధి చేశాడని వారు తెలిపారు. బైపాస్ రోడ్డుకు ఆయన పేరు నామకరణ చేయాలని సంకల్పించినట్లు వారు తెలిపారు,

సుక్క కిరణ్ కుమార్‌కు దళిత రత్న అవార్డు

రామంతాపూర్ మే 19 : దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఎన్నో యేండ్ల నుంచి దళితుల అభ్యున్నతికి పరితపిస్తూ మహనీయుల విగ్రహాలకు క్షీరాభిషేకాలు, అన్నదానాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో పాల్గొంటున్న ఉప్పల్ డివిజన్‌కి చెందిన సుక్క కిరణ్ కుమార్‌కు దళిత రత్న అవార్డు దక్కింది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ,ఎస్సీ సెల్ చైర్మన్ రాజు , విజయ్,ఏపూరి సోమన్న ,సుదర్శన్ బాబు , రామ చంద్ర,రవీందర్, జగన్, బాలకృష్ణ మహేష్ బాబు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఈ ప్రకటన ద్వారా సాధారణ ప్రజలకు మరియు సంబంధిత ప్రతి ఒక్కరికీ తెలియజేయబడుచున్నది ఏమనగా, నా క్లయింట్ రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, కాచ్వాసింగారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని దివ్యనగర్‌లో సర్వే నెంబర్లు 50 భాగం, 51 భాగం, 52, 53 మరియు 54 భాగాలలో ఉన్న 1251 గజాల విస్తీర్ణంగల ప్లాట్ నెం. 46ను కొనుగోలు చేయడానికి విక్రయ ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ భూమి సరిహద్దులు ఇలా ఉన్నాయి: ఉత్తర దిశలో: 31 అడుగుల రోడ్; దక్షిణ దిశలో: పబ్లిక్ పర్పస్; తూర్పు దిశలో: ప్లాట్ నెం. 45; పడమర దిశలో: 30 అడుగుల రోడ్. ఈ భూమిని నా క్లయింట్ శ్రీమతి వంగా మన్నారెడ్డి, వంగా రాజేందర్‌రెడ్డి గారి కుమార్తె నుండి కొనుగోలు చేయుచున్నారు. ఆమె ఈ భూమికి యజమానురాలు మరియు స్వాధీనం కలిగిన వ్యక్తి. ఆమెకు ఈ భూమి జాయింట్ సబ్-రిజిస్ట్రార్, నరపల్లి కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 2571/2002 ద్వారా నమోదైన రిజిస్టర్ సేలీడీడ్ ద్వారా ఆమె విక్రేతలు అయిన శ్రీ లక్ష్మి కమర్షియల్ ఫైనాన్స్ మరియు ఇతర 27 మందిల నుండి వచ్చినది.

అందువలన, పై పేర్కొన్న భూమిపై ఎవరైనా హక్కు, క్లెయిమ్ లేదా ఆస్తి కలిగినవారు లేదా ప్రతిపాదిత విక్రయంపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నవారు, ఈరోజు నుండి 7 (ఏడు) రోజులలోపు వ్రాతపూర్వకంగా క్రింద పేర్కొన్న చిరునామాకు సమర్పించగలరు. ఈ గడువులోపు ఎలాంటి అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు అందని పక్షంలో, నా క్లయింట్ పై చెప్పిన భూమి విక్రయ ఒప్పందం మరియు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తారు. ఆ తరువాత అందిన ఏవైనా అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు నా క్లయింట్‌పై ప్రభావం చూపవు.

Advcoate Details:
ABHINAY REDDY M
Address: 2-2-23/22/6, D.D. Colony, Baghamberpet, Hyderabad-500 013, Telangana, **Mobile: 9985674850.**